ఓం—కులమాతేనమః

# శిష్టకరణాకవుల చరిత్ర.

సంపాదకులు

సాహిత్యసరస్వతి,

పండిత. డబీర్ నారాయణమూర్తిశర్మ

మహాశయులు.

టెక్కలి.

(గంజాం)

1929

ఇయ్యది శిష్టకరణ పత్రికానుబంధమగు

విజయదశమీ సంచికకు వ్యాసరూపముగా

సోంపేట భారతీప్రెస్‌లో ముద్రింపబడినది.

దీనిముఖపత్రమును (Title Page)

బరంపురం ఫార్మసీప్రెస్‌లో

ముద్రింపబడెను. వెల 0-2-0.

# ఉత్కళీయాంధ్ర కవుల చరిత్రము
## శిష్టకరణకులకవుల భాగము

(సాహిత్య సరస్వతి పండిత డబీరు నారాయణమూర్తి శర్మ మహాశయులు)

గంజాం జిల్లా

1. డబీరు వేంకటరాయ భిషగ్వరుడు. 1800 జలుమూరు. శారీరము. ఇది యాయుర్వేదమును దెలుపు గ్రంథము. ఈపుస్తకము శ్లోకరూపకముగ నున్నది. పిండోత్పత్తి, త్రిదోషోత్పత్తి, నాడీ విచారము మొదలగు 9 ప్రకరణములిందు గలవు. ఆంధ్రదేశమున వైద్యులీగ్రంథ సహాయమును విశేషముగ బొందుచున్నారు. ఈ శారీర వ్యాఖ్యానమును పోలాకి నివాసులు శ్రీ దార్లపూడి లక్ష్మీనారాయణగారు బయటకి దెచ్చి వివిధ తాళపత్ర ప్రతులందున్న శ్లోకములను ప్రకరణానుసారముగ నేర్పరచి యొకగ్రంథమును సిద్ధపరచినారు. శిష్టకరణకుల ప్రాశస్త్యకీర్తిని వెల్లడిపరుప యత్నించిన లక్ష్మీనారాయణగారికి నా వందనములందజేయుచున్నాను. వేంకటరాయ భిషగ్వరుడు గణితశాస్త్రవేత్త. గానకళాప్రవీణుడు. వేంకయామాత్య పుత్రుడు. కశ్యప గోత్రుడు. వేంకటేశ్వర శతకమును రచించియున్నాడు. ఇతడు వ్రాసిన శారీరవ్యాఖ్యానము గణనాథసేను కృతమగు ప్రత్యక్షశారీరమును బోలియున్నది. ఈభిషగ్వరుడు జలుమూరను నివసించి కళింగనగరమున నుండినట్లు చెప్పెదరు. గంజాంజిల్లాలో జలమూర్వారు అని పూర్వమునం బిలువబడిన జలుమూరు విద్యాపీఠము. ఇచట డబీర్లు మాల్కాదారులయి, విద్వాంసులయి, కులపోషకులయి, విఖ్యాతికెక్కియున్నారు.

2. డబీరు భాస్కరతీర్థులు. 1835. జలుమూరు. ఈశ్వరశతకము. ఈతడు కావ్యతీర్థ బిరుదాంకితుడు.

3 కళ్లేపల్లి వరాహనరసింహ వైయాకరణులు. 1833 శ్రీకాకుళము. ఇతను శ్రీకాకుళమున ఆంగ్లో వర్నాక్యులరు పాఠశాలలో సంస్కృతాంధ్ర పండితుడుగ నుండెను. 1వివేక శతకము. 2హయగ్రీవశతకము. 3 ఋతుధ్వజ చరిత్ర. 4రామస్తవ రాజసప్తశతి. 5మానసబోధ. 6నరసింహ వ్యాకరణము. (ఇది మెట్రిక్యులేషను నకు పాఠ్యపుస్తకముగ దొరతనము వారు నియమించిరి.) ఈతను పేరుపడిన పండితుడు. ఆంగీరస గోత్రుడు.

4వేంకట నృసింహమూర్తి కవీంద్రుడు. 1856 శ్రీకాకుళము. ఈతడు మీది వైయాకరణుని మొదటి కుమారుడు. విచిత్ర రామాయణ నిర్వచన కావ్యము రచించెను. డొంకాడ గోపీనాథుని కృతమయిన వచన విచిత్రరామాయణము నీతడు పద్యకావ్యముగ జేసెను. వీరేశలింగం పంతులుగారీ ప్రబంధమును గొనియాడి యున్నారు. దీనిని మాడుగుల మల్లన్న గారు ముద్రించిరి. కళ్లేపల్లి వారి కుటుంబమునం గవిత నిలచెనని వాడుక గలదు.

5 నారాయణకవి. 1900. కింతలి. ప్రస్తుతము శ్రీకాకుళము ఈతడు వైయాకరణుని రెండవ కుమారుడు. సిద్ధివినాయక చరిత్ర ప్రబంధమును రచించెను. ఇది చాల ప్రౌఢముగ నున్నది.

6 లక్ష్మీనారాయణ పంతులు. 1922. కొట్టుపాడు గ్రామనివాసి. ప్రస్తుతము బరంపురము. 1సన్మార్గ సంగ్రహము. 2 భక్తచింత 3 స్వరవిద్య. 4ద్విపద దీపిక.

7 మాల్యదాన్ దబీర్ తమ్మయ సిద్ధాంతి. 1905. జలుమూరు. ఈయన కోటబొమ్మాళి సమీపముననున్న వడ్డివాడ-సీపురము మాల్యదాను మంత్రివేత్త. మహాదాత. గంజాంజిల్లా శిష్టులీతని నెరుగనివారుండరు. క్షీరసాగరశయన సీస శతకము.

8 మాల్యదాన్ దబీరు కృష్ణమూర్తిశాస్త్రి. 1900. జలుమూరు ఈతడు కోటబొమ్మాళి స్టేషనుదరినున్న శ్రీకృష్ణపుర మాల్యదాను. శ్రీకాకుళమున తన స్వదేశ గాయత్రీ ముద్రణాలయమున కళింగయను మాసపత్రిక ప్రకటించుచుండెను. ఈతని పండిత కీర్తి దిగంతవిశ్రాం

తము. ఈతడు శిష్టకరణ కులోద్ధారకుడు. ఈసూరి జీవితమునేక పత్రికలలో ప్రచురింపబడెను. ఈతని ఛాయాపటమును కులగౌరవార్థముగ నిఖిల భారత శి. క. ప్రథమ మహాసమ్మేళన సభా భవనమున శ్రీ ఇప్పిలి అప్పలనరసయ్య శర్మగారు ప్రతిబింబించిరి సూరిగారికి నగరకోటేశ్వరశర్మ, వేణుగోపాలశర్మలు సుతులు. సూరిగారు సంస్కృతాంధ్రభాషలలో ననేకగ్రంథములు రచించియున్నారు. 1 హనుమద్విలాసము (నిర్వచన ప్రౌఢప్రబంధము) 2 అథర్వణాంధ్ర భాష్కరము. [శ్లోకములు పద్యములు] 3 మదనసాయక. 4 కాంతిమతీ విలాసము. 5 మార్కండేయ విలాసము. 6 విక్రమార్కము. 7 ఇంద్రప్రస్థము. 8 కృష్ణసూరి ఘట్టములు. 9 వాసిష్ఠరామాయణము. 10 మతత్రయదీపిక. 11 హనుమంత శతకము. 12 సర్వమంగళా శతకము. 13 ముఖలింగశతకము. 14 స్వయంభ్వీశ్వరశతకము. 15 మల్లికార్జునశతకము. 16 గాణాపత్యము. 17 శ్రీవిక్టోరియా. 18 సుభద్రాపరిణయము 19 చిత్రనళీయము 20 అనులోమ విలోమ శబ్దమాలిక 21 ఆత్మబంధు ఇంకను గొన్నిగ్రంథములు కలవు.

9 డ॥ దాలయ్య పాఠకులు. 1850 జలుమూరు. సంగ్రహరామాయణము, దుర్గాష్టకము, ఈతనికి దామోదర దాసులనినామాంతరముకలదు. ఈతడు వీరపతివ్రత మంగమాంబా తనయుడు. ఈతడే మనకులమున మొట్టమొదట డెప్యూటీ తహసీల్ దారు ఉద్యోగముచేసిన యశశ్శాలి. ఈతడుద్యోగ గర్వాకాక బంధువుల నిరతాన్నదాన సత్కారములొనరించిన కులోద్ధారకుడు.

10 డ॥ వేంకటకృష్ణకవి. 1892. జలుమూరు, ఈతడు కృష్ణసూరిగారి శిష్యుడు. కేశవ, హనుమంత, నీలకంఠశతకములు వినాయక దండకము, నీలకంఠేశ్వర స్తోత్రము, సువర్ణేశ్వర స్తోత్రము, జాగర్వాణ మానస బోధలు రచించెను.

11. డ॥ భాస్కరకవి. 1887. పారసిల్లి. వేంకటేశ్వర శతకము.

12. బలివాడ కుటుంబ కవులు:—

బలివాడ వరాహనరసింహము. 1898. శ్రీకాకుళము. అమ్మవారి

దండకము, బలివాడవారు ఇప్పిలి, బలివాడ, వాసుదేవ పట్టనము నీలంపేట నివాసులు బలివాడ గ్రామనామమే వీరింటి పేరుగ నిలచెను. గోత్రము శాండిల్యము. ఈకుటుంబమున పాండిత్యము, వైద్యము, పురాణపఠనము; వృత్తులుగా నిలచె, ఇది యొకవిద్యావంతమయిన శాఖ.

13. సింహాచలకవి. 1900. గారబంద. విరాటపర్వము నారాయణశతకము. ఈతడు మంచి పౌరాణికుడు.

14 భాస్కరకవి 1900. గారబంద ప్రస్తుతములోలుగు. వేణుగోపాలశతకము.

15. జగ్గరాట్కవి 1920 సోంపేట,1 నారాయణశతకము 2 సీతారామ, 3 బుఘాలింగేశ 4 జాంబవతి. 5. చంద్రశేఖర, 6. సోమేశ్వరశతకము 7 దండకావళి 8 చిత్రకేతూపాఖ్యానము. 9 సత్యభామాప్రత్యుత్తరము. 10 శ్రీరామమంత్రస్తవరాజము 11. లక్ష్మీస్తవరాజము 12. కోటిలింగేశ్వరపంచచామరపన్నములు. 13. నవగ్రహస్తోత్రము. 14. గణేశాష్టపది 15 శతకీర్తి శతపత్రమార్తాండము 16 పతివ్రతా లక్షణపర్వణము. 17 కావ్యసంగ్రహము. 18 చిత్రవిచిత్ర ప్రశ్నోత్తరమాల. 19 లక్ష్మీశ శతకము

16 వెంకయ్య సిద్ధాంతి. 1886 బూరవెల్లి. రామాయణ చూర్ణికలు.

17 రామస్వామి 1900. బూరవెల్లి. భాగవత కలాపము.

18 వేంకటకృష్ణకవి. 1920. వెదుళ్లవలస. అభిమన్యువధ, రామాయణపదము. ఈతడు పేరుపడిన పౌరాణికుడు.

19 బెహర కుటుంబకవులు:—

బెహర సీతారామయ్య. 1876. పోలాకి. సీతారామ శతకము. మల్లేశ్వరుని యేకాంతసేవ. తండ్రి నీలయ్య. తల్లిగోదావరమ్మ. గోత్రము భరద్వాజము. సీతారామయ్య ప్రమాదీచ సంవత్సరమున జనించెను. పింగళ సంవత్సరమునపరమపదించెను. ఏకాంతసేవను రచించెను. దీనిని శివాలయములలో సర్వత్ర పూజారులు చదువుచుందురు. ఈతను మంచి

నాతికారు. ఈ బెహరాలు పొంతులకోవారు బెహరాలుగను ఎము
వ్రాలి షరారాలుగను, రెండు శాఖలయిరి. పొంతులకోవారువారు మంత్రి
కిష్ణులు. ఎము వ్రాలి బెహరాలు తులగాము-పర్లాకిమిడి పాతటెక్కలి
లోను ఎల్లరు రాజకీయోద్యోగులుగా ప్రకాశించిరి. పాత టెక్కలిలో
మహాలుగారు పండితులై బంధ్వాదకరణ పరులై విఖ్యాతికెక్కిరి. వర్లా
ఖిమిడి తాలూకాలోని నారాయణ శ్యామసుందర రావు గారు వైద్య
శాస్త్రజ్ఞులై బరంపురమున గీతికా శాలుకై యున్నారు

20 బెహర అనంతరామయ్య. 1898 తులగాము, రామస్తవ
రాజము. పారిజాతాపహరణము (వీధినాటకము)

21 రామమూర్తి. 1898. ఇచ్ఛాపురం. రెడ్లవలస ఈతను
గంజాంజిల్లాలో వివిధ ప్రదేశములలో రెవిన్యూ యినస్పెక్టరు గాను
ను చేసెను. ఈతనికి పాండిత్య శక్తి కలదు రెడ్డిసహోజన సభలకే మహా
సభాపతు మరియు ఉపసభుడు. ఈతని కుమారుడు సన్యాసి రాజు పత
కులు.

22 సూర్యనారాయణ. 1921 తులగాము. వేంకటేశ్వర శతక
ము. వింశతి రత్నావళి

23 మణిపాత్రి సీతారామకవి. 1870. కోటబొమ్మాళి. సీతా
రామ శతకము. తండ్రి చన్నదాసు గోత్రము భరద్వాజము.

24 మణిపాత్రి భాస్కరకవి. 1898 లొద్దభద్ర [తరల] 1భా
ర్గవ వైకుంఠము. 2హరిహరశతకము. 3హరశతకము. తండ్రి పురుషో
త్తముడు భాస్కరుడు తరల సంస్థానకవిగను రాజ్యపు వ్యవహారములో
గనుండి నిరాశ్రయుడగ నుండెను, ఈతడు దర్బారు తులసు జల
మారాను విద్య నేర్పి ప్రోత్సాహకవియయ్యెను. మణిపాత్రులు పౌరుషకీర్తి
లు గలవారు.

25 రఘుపాత్రి మంగయ్య సిద్ధాంతి. 1870, కోటబొమ్మాళి.
రామాయణ కీర్తనములు. మంగయ్య వ్యాకరణము ఇతడు యోగి
శ్వరుడు. పాతటెక్కలి వాసి జానకీరామసత్కవి యీతని శిష్యుడు గో
త్రము ఆంగీరస. (నాగేశ్వరము)నగాంగీరసమని చెప్పకొనుచున్నారు.

కాని నైషధ పదరచనల శాస్త్రీయము. కోటబొమ్మాళిని గౌడవంశము
పాత్రులలో నొద్ద పిల్ల మూలపురుషుడు రఘుపాత్రుడు వర్ధావము
లింగమున్నట్లు ఘంటచరిత్రమును ఓరియాంటలో దొరికిన శాఖయును చెప్ప
చున్నవి.

26 భీమారావు పాత్రులు. 1900. కోటబొమ్మాళి. తిరువ్రాత
గోపముల. ఈతడు మంగయ్యయోగి శిష్యుడు పురోహిత వర్గమును
విస్తరించెను. ఈగ్రంథము ఉత్కళ వేదోక్త కర్మను బాగుగ తెలుపుచు
న్నది. ఇంత పరిశ్రమముచేసిన భీమారావుగారు చిరస్మరణీయులు.

27 డా॥ రామయ్య. 1872 యాంబాడు. రంగనాయక శతకము

28 రఘుపాత్రి చినతమ్మయ్య. 1900. యాంబాడు. సీతాక
ళ్యాణ పదము.

29 రఘుపాత్రి రాధాకృష్ణకవి. 1900. కోటబొమ్మాళి. తండ్రి రం
గనాయకులు. రామలింగేశ్వర శతకము మంచిపేరొందినది

30 ముడగవలస తాండవకృష్ణమాచార్యులు. 1896. ముడగవ
లస. నారాయణ శతకము. ఆత్రేయగోత్రము. తాండవ కృష్ణమ్మగా
రు పరమ వైష్ణవులై వైష్ణవ మతాచార్యులై యుండిరి.

31 కుప్పిలి కృష్ణమూర్తికవి. 1898. ఇచ్ఛాపురం. ఉత్కళవిప్ర
వంశ ప్రదీపిక. ఇతడు నాట్య సభ యినస్పెక్టరుగా నుండెను.

32 వేంకట సూర్యనారాయణ. 1923. శ్రీకాకుళము. సాము
ద్రికము. నలచరిత్రము.

33 కొల్లాం బుచ్చిపాత్రుడు. 1900. సారవకోట. రామచం
ద్రశతకము. రామ పంచచామర పద్యములు, కౌశికగోత్రము,

34 కొల్లాం వైరాగిరావు. 1920. సారవకోట. గజేంద్రమో
క్షము. ఇతడు బుచ్చిపాత్రుని కుమారుడు.

35 కొల్లాం సూర్యనారాయణ. 1923. సారవకోట. రామా
యణ నాటకము.

36 నౌపడ రామమూర్తి. 1900. నౌపడ. స్మరణామృతము.

37 అనంత పద్మనాభుక కుమారస్వామి. 1900. టెక్కలి. రామ

శతకము.

యలమంచిలి —

1 పటిసెనగర కోటీశ్వరశర్మ. 1924 బలుసూరు అలమండ క్షేత్ర మాహాత్మ్యము. కాంచనాంగి పరిణయము. అహల్యాపురదండకము. మూర్తి గారి కుమారుడైన కోటీశ్వరరావు గారు గీర్వాణాంధ్ర హిందీ మహారాష్ట్ర భాషలను పాండిత్యము గలిగియున్నారు.

2 మునగపాక సింహాచలము. 1926. మునగపాక. శశిరేఖాపరిణయము, గజేంద్రమోక్షము.

3 రఘుపాత్రి రాజపాత్రులు 1920. తులగాము. ఆపద్బాంధవ శతకము. ఇది ప్రౌఢముగ నున్నది.

4 రఘుపాత్రి వేంకటేశము. 1920. పతాకకిరణి; భక్తితరంగిణి.

5 నోపాడ వేంకటరమణయ్య. 1920. నోపాడ. వేంకటరమణ శతకము.

6 పోలుమహంతి అప్పారావు. 1925. మదనాపురము.

తోలేటి సూర్యనారాయణ. పత్నీవియోగస్మరణ పద్యావళి.

7 రాజమహంతి సూర్యప్పడు. నాటకబృందము.

8 బుగ్గమహంతి సీతారామశర్మ. 1925. సోంపేట. మొదటవను రవెల్లి. 1 శీలవతీపరిణయము. 2 వృక్షలింగేశ్వరమాహాత్మ్యము. 3 పంచానన శతకము. 4 కుమారనీతి, గోత్రిముక్తాశతకము. ఈయువకవి ఆంధ్ర సారస్వతానుబంధము, సంచిక, భారతి, పంచానన, లోకమంజరి వీనిలలో పద్యవిలాసములను బ్రకాశించుచుండును, కవిత్వము సరళముగ నుండును.

విశాఖపట్టణ మండలము:—

1 కొండకాడ గోపీనాధకవి. 1535. విచిత్రరామాయణ గద్య కావ్యము ఇదియే మొదటి యాంధ్రగద్యమని కొందరి యభిప్రాయము. ఇతడు నందాపురగ్రామ నివాసి. ఇతడు విశ్వంభరదేవు నొద్ద మంత్రిగ నుండెను. అష్టాదశ పదునెనిమిది యగ్రహారములను సూర్యగ్రహణ కాలమున రాజుగారిచే నిప్పించిన దానకర్ణుడు. ఇతనికి ఉత్కళభాషయు

డు నుండి పాండిత్యము కలదు. ఈతని గ్రంథము ఆంధ్ర వ్యాకరణ సంగ్రహము న వ్రాయబడియున్నది. చెముడు సంస్థానము శ్రీరణసింహ జమీందారు గారివద్దను దోంకాడ జయరామయ్యగారు దుర్గోపీనాథుని పాత్రలు. గోత్రము భరద్వాజము. న్యాయశాస్త్రము. [సిద్ధేశ్వరదాసు] అను ఈ కు-శ బ్రహ్మయ్య రచించిన విచిత్రరామాయణమును ఈతడు తెనిగించెను. లక్ష్మీనారాయణ యీతని తల్లిదండ్రులు. ఈతని విచిత్రరామాయణము శార్ఙపత్రముల ద్వితీయ సముద్ర చంద్రశేఖరం వ్రాసిన గ్రంథము, అచ్చుపడిన గ్రంథము నాకు దొరకినది.

2 కప్పిలి అనంతాచార్యులు. 18--. కప్పిలి. ఈతడు గొప్ప విద్వాంసుడు. రామానుజ తరంగములను రచించెను. ఈతడు శ్రీవైష్ణవ మతాచార్యులయి యుండెను. కప్పిలి కుటుంబము సంగీత సాహిత్యములకు మాతృస్థానము. కప్పిలికి దేవకప్పిలియని పేరు కలదు. గోత్రము యాజ్ఞవల్క్యము. ఉత్కళేశ్వరమని వాడుక.

3 సీతారామకవి. 1860. అల్లిపురము. సురపు పక్ష వేంకటనరసయ్య తండ్రి దాశరథి. చిత్రపటీ పరిణయము. లక్ష్మీ గోపకన్యా పరిణయము.

4 గోపాలకృష్ణకవి. 1897. అల్లిపురం. విలోమ వింధ్యాపరిణయము.

5 నరసింహము. 1840. అల్లిపురము అక్షయకృష్ణాష్టకము.

6 సూర్యనారాయణ. 1880. శంబరగ్రామము. మదనగోపాలమాలిక, వనవిహారము. తండ్రి సీతారామయ్య. సూర్యనారాయణకవి రావు రణసింహ కాశీపతి రాజునొద్ద సద్యోగియనుండి చాటుఖ్యాతిని పడసెను.

7 కన్నయ్య. 1858. అల్లిపురము. సర్వశాస్త్ర సంబోధిని నామక సంస్కృత నిఘంటువు పరిశీలన కర్త. ఈతని కుమారుడు వెంకన్న పాతకులు సంగీతవిద్వాంసుడు.

8 నారసింహకవి 1879. కప్పిలి మహాభారత దర్పణము.

9 వేంకటనరసింహకవి 1870 కప్పిలి భద్రగిరి ధామరామశతకము. ఇతడు కృష్ణకవి కుమారుడు. కృష్ణకవి వెన్నార రామకృష్ణకవి మనుమడు. జీవించుచున్నాడు.

10 రామకృష్ణకవి. 1870. కప్పిలి. రామాయణకీర్తనములు.

ఇవి 145 చరణములు ఇవి ఆయుర్వేద పత్రికలో ప్రకటింపబడెను. ఈ కవులు రచించిన గ్రంథములు నాకు లభింపలేదు:—
1 కృష్ణయ్య 2 వేంకటనారసయ్య. 3 ఉపేంద్రదాసు. (ఇతడు రామాయణ కీర్తనలు రచించెను) 4 రంగయ్య 5 హనుమయ్య. 6 జగ్గయ్య 7 నారసయ్య 8 సీతారామయ్య 9 దాశరథి 10 సీతారామయ్య 11 గోపాలకృష్ణ 12 చంద్రకవి. 13 రాధాకృష్ణయ్య 14 లక్ష్మణస్వామి.

11 డబీరు రాధాకృష్ణకవి. 1750. కలువలపల్లి విష్ణువర్ధనీయము. ఇందలి కొన్ని పద్యములు లభించినవి. తండ్రి వాసుదేవుడు డబీరు కన్పాతరువను వీరి సంపూర్ణ చరిత్రము కలదు. దిమిలె డబీర్ల ఆచారనియమనిష్ఠలకు వేదపాండిత్యమునకు ఆత్మాభిమానమునకు ప్రసిద్ధికెక్కియున్నారు.

12 డ. అజ్ఞాత కవి 1796 దన్నాల (దిమిలె) గణనాథాభ్యుదయము. ఈపుస్తకము దిమిలె దేవాలయములో నాకు లభించెను. ఈ డబీర్వారి శాఖయే జలుమూరున నివసించెను,

13 డబీరు నరసకవి ఈతడు కలువాయి శతకమును రచించెను. శతక కవుల చరిత్రమున నితనిగూర్చి వ్రాయబడియున్నది. అయిననూ యీకవి జీవితాంశముల నన్వేషించుచున్నాము.

14 మధుమంత్రి బలరామదాసకవి. 1750. తట్టికోట. ఇదిసాలూరు సంమున్నది. గరుడాచల విలాస ప్రబంధము. శ్రీకూర్మవజిలీలు. తలిదండ్రులు సీతమ్మ నారాయణులు. గోత్రము యాజ్ఞవల్క్యము. గరుడాచల విలాసము ప్లవసు చరిత్రము వంటివి. నాకీపుస్తకము పాలకొండ గురువుగారి వేంకటప్పారావుగారు దయచేసినారు. బలరామదాస కవిగార్చి దుర్మతి పుష్య శుద్ధ నవమి శనివారం నాటిఆంధ్ర సారస్వతాను బంధమున ప్రకటించి యున్నారు.

15 పక్కి అప్పయ్య మంత్రి. 1.80 పాత్తేరు. ఇది బొబ్బిలిసంస్థానమున గలదు. పక్కి కుటుంబము లక్ష్మీసరస్వతుల కాటపట్టు. పక్కి వేంకటనరసయ్య విజయనగరమున దివానుగను పక్కి వేంకటరావు శిలామఃకోట జమీందారుగను విఖ్యాతి వెలసిల్లిరి. ఈ వేంకటరావుగా

దీని అడిదము సూరకవి యంతటి పండితుడు పద్యములచే స్తుతించి యుండుటవలన నీతనిదాతృత్వము, కీర్తి యపారమై యున్నది. పక్కి-గోవర్ధననామాత్యుడు పాల్తేరుగ్రామకరణము, ఈతడు బొబ్బిలిమహారాజులైన రంగారావు బహద్దూరువారిచే రాచమర్యాదలందిన ఘనుడు. ఈ గోవర్ధనుని వంశీయుడు అప్పయ్యమంత్రి. ఇతడు వేంకటాపురాగ్రహారము చేయించిన పుణ్యాత్ముడు. తాడూరు కృష్ణశాస్త్రి విరచితమగు ఋతుధ్వజరాజ చరిత్రమునకు కృతిభర్త. అప్పయ్యమంత్రి రచించిన చాటువులు కలవు. గోత్రము భరద్వాజము. వీరిలో గొందరకు పాల్తేటివారని యింటిపేరు కలదు.

16 పక్కి- లక్ష్మీనరసయ్య. 1800. పాల్తేరు. కర్మవిపాకము

17 పక్కి- వెంకటనరసయ్య. 1800. విశాఖపట్టణం. అచటికళాశాలలో నాంధ్రపండితుడు. ఉత్కళము. సంస్కృతము, ఆంధ్రము, ఈ భాషలయందు సమాన పాండిత్యము కలదు, 1 శకుంతలాపరిణయము ఇది యఫ్. ఎ. కు పఠనీయముగానుండెను, 2 కుమారీశతకము. దీనిప్రచారము తెనుగు దేశమంతటిలో గలదు. 3 అమరపదకల్పద్రుమము ఇది నిఘంటువు. 4 ఛందోదర్పణము. ఇది ఛందశ్శాస్త్రము. ఈపుస్తకములన్నియు ముద్రితములు. ఈసత్కవిని గూర్చి వీరేశలింగముగారు చింతామణిపత్రికలోన; కవుల చరిత్రములోను, శ్లాఘించివ్రాసియున్నారు.

18 పక్కి- అప్పలనరసయ్య. 1900. అల్లిపురం. రామస్వామిపౌత్రుడు. కోదండరామయ్య పుత్రుడు. ఇతడు వేంకటనరసయ్య కవీంద్రుని సంతతి వాడు. ఈతని ఛాయాపటమును సంగ్రహ చరిత్రమును బొంబాయి ఆంధ్రసంచికయందున్నవి. వేంకటేశ్వరశతకము. నాథవంశకల్పము. ముకుందమాల. కుమారిశతకము. అవసరప్రసంగావళి. హేమలతానిర్వచన ప్రబంధము. ఈతని కుమారులు, మనుమలు కవులై యున్నారు.

19 పక్కి- జగ్గకవి. 1900. విజయనగరము. శ్రీ గీతాసారము

20 రంగనాయకులు..............నిర్వచన స్వరదర్పణము.

21 పూడిమడక అప్పలనరసయ్య! 1870. పూడిమడకలోచన్న

సమీపమున నున్నది నరసింహ శతకము.

22 ప్రతాపరావు అప్పన్న. 1895 వీరసాగరము. ఇది విజయనగర సంస్థానమునందున్నది నరసింహశతకము.

23 పట్నాయక గోపీనాథకవి. 1500 నంబాపురము. హరిశతకము ఇతడు డొంకాడ గోపీనాథుని సమకాలీనుడు. ఈ పట్నాయకులది కాశ్యపగోత్రము. గంజాంజిల్లా కోటబొమ్మాళి మాల్యుడాన్కులైన పట్నాయకులది గోత్రముకాదు. ఇంటిపేరొకటియయినను గోత్రము మారినది బొబ్బిలిరాజులకడ మజుమ్‌దారుగ పట్నాయక రామయ్యగారు ప్రకాశించిరి. ఈతని సంతతివాడీ గోపీనాథకవి. ఈతడు నందాపు జమీందారునికడ మంత్రిగనుండి యనేకాగ్రహారములు చేయించెను.

24 శేఖరమంత్రి నరసింహము. 1896. చిమిటె. దశావతారపద్యములు. పార్వతీ దండకము. వర్ష పద్యములు. నూకాలమ్మదండకము. గోత్రము ఆంగిరసము.

25 శేఖరమంత్రి వెంకనార్యుడు. 1896. చిమిటె. కోటిపల్లీశశతకము.

26 బెహర రామకృష్ణకవీంద్రులు. 1800—60 బొంతలకోడూరు. 1నలచరిత్ర. 2లక్షణావిజయము. 3జగన్నాథవిలాసము. 4ధర్మాంగదచరిత్రము. ఇది మూడాశ్వాసముల ప్రబంధము. గోత్రము భరద్వాజము. తండ్రి బైరాగి. రామకృష్ణయగారు కవీంద్రకోటిలోనివారు. సర్వమంగళావర ప్రసాది. ఈతని జీవితమును శేషాద్రిరమణకవులు దుర్మతి జ్యేష్ఠ బ॥ ౩ శనివారము నాటి సారస్వతానుబంధములో ప్రకటించిరి కాని యందుగొన్నియంశములు సరిగలేనందున ఆషాఢ బ॥మీ శనివారపు సారస్వతానుబంధములో నేను కవిజీవితమును ప్రకటించితిని. ఈ బొంతలకోడూరి బెహర కుటుంబస్థులు కుప్పిలివారి దౌహిత్రులు

27 బెహర లక్ష్మీనరసయ్యశర్మ. 1920. అల్లిపురం ఇతడు రామకృష్ణకవీంద్రుని సంతతిమణి. విశాఖపురిగలయున్నతపాఠశాలలో నాంధ్రపండితుడు. తండ్రి రాధాకృష్ణశర్మ. 1 కుమారవిజయము, 2 నవగం

గానుగాయము, 3 మధురామాయణము, 4 హయగ్రీవశతకము, 5 బ్రహ్మజ్ఞానబోధిని, 6 మైరావణచరిత్ర, 7 నారసింహశతకము, 8 సింహాద్రి దండకము, 9 కృష్ణలీలావిలాసము, 10 శ్రీరామకీర్తనము, 11 అప్పన్న పారిదండకము, 12 భజగోవిందములు, 13 భగవద్గీత తోహారాలు, 14 అంబరీషోపాఖ్యానము. 15 సుబుద్ధిశతకము. ఈ పండితుడు సుప్రసిద్ధాంధ్రకవియని యాంధ్రదేశమున ప్రశస్తికెక్కియున్నాడు.

28 దాసుకవి 1800. ఇంటిపేరు తెలియదు ఇతడు ధరాధర గోత్రుడని వ్రాయుటచే నాగేశ్వరుడని తోచెడిని నైరృతి గోత్రము స్వప్నకారణమున నాగేశ్వరముగా మారెను, ఇతడు సింహాద్రిస్వామి కృపచే గవనము చెప్పెను. గోపసంవాదమును రచించెను. ఇతడు బొబ్బిలిఖండమునుండినట్లు తోచుచున్నది.

29 నాగుమంత్రి చినకామయ్య 1398. దేశపాత్రిపాలెము ఇది దిమిలికడనున్నది పైడితల్లిదండకము. ఇతడు మంత్రవేత్త.

30 కంటిమంత్రి సన్యాసయ్య, 1879. అల్లిపురం. చంద్రదర్శన నింద. నైధృవగోత్రము,

31 కంటిమంత్రి [మహా.త్రి] వెంకయ్య 1866 భీమునిపట్నము ఇతనిగ్రంథములు లభించలేదు. సంక్షేపరామాయణము

32 కంటిమంత్రి నరసింహదాసు. 1916. పాడంగి. కోడుక సూక్తులుమాట్లాడు. 1 ఆత్మశతకము, 2 రామశతకము, 3 మానస, 4 ఈశ్వర, సుజ్ఞానబోధమార్గము.

33 త్రైడ సింహాచలకవి 1862. త్రైడ. పాచిపేట సమీపమున నున్నది. సరలక్ష్మీశశతకము. గోత్రము కశ్యపము. త్రైడవారు దానధర్మములకు కీర్తికెక్కినవారు.

34 త్రైడగోపీనాథులు. 1860. పాచిపేట, ముకుందశతకము. ఇతడు పాచిపేటసంస్థానమున దివానుగనుండెను. ఈతడు పెక్కుకృతులందిన విద్వాంసభోజుడు. ఈయనలాంఛమాని ధనసహాయమున వేదనారాయణ కథాసుధారస ప్రబంధమును కంటిమంత్రి పద్మనాభ పాత్రకులు బొబ్బిలిలో ముద్రించి బంధువులకు ప్రకటించిరి.

35 దశమంతరావు అప్పలనరసయ్య. 1900. అల్లిపురం. కౌసల్యాతనయ నారాయణశతకములు.

36 ఎల్లమహంతి సూర్యనారాయణ పాత్రులు. 1859. పాలకొండ సదయగోపాలవిలాసము. ఇతడు జ్యోతిశ్శాస్త్రము, సంగీతము, భరతము, కవిత్వము, లోనగు విద్యలందు పండితుడు. గోత్రము కౌశికము ఎల్లమహంతివారు సుప్రసిద్ధులు. వీరి పూర్వచరిత్రము నాకడనున్నది

37 నరసింహపాత్రులు. 1864. పాలకొండ. జాతక దర్పణము.

38 ఆదినారాయణ పాత్రులు. 1912. పాలకొండ. వరహ చరిత్రము.

39 కనపాక నరసింహము. 1895. పాలకొండ. ఇతడాంగ్లేయ భాషాకవి. ఈతనియల్లుండ్రు ఆంజనేయపాత్రులు, కూర్మనాథాచార్యులు

40 భాసూరు జగన్నాథకవి. 1870. భాసూరు. కృష్ణ, కపిల, నారాయణ శతకములు.

41 భాసూరు శ్రీరామపాఠకులు. 1882. పాలకొండ. శిబిహరికథ

42 వాండ్రింగి గోపాలకృష్ణసిద్ధాంతి, 1848. వాండ్రింగి పారాశరి, ఆత్రేయ గోత్రము.

43 బలివాడ జగన్నాథం. 1862. వాసుదేవపట్టణము. రామాయణ చూర్ణికలు. శాండిలగోత్రము.

44 డబీరు వేంకటరాజకవి. 1883. బూరిజవలస. వేంకటేశ్వర శతకము.

45 దశమంతరావు రామమూర్తి. 1902. అనకాపల్లి, మదన మోహననాటకము,

ఆధునిక మండలి:—

పట్నాయక సూర్యనారాయణోపాధ్యాయులు. 1923. బొబ్బిలి. 1 రామకథాసుధారసము 2 గీతాభారతము 3 గీతిసారము 4 కవికదంబము 5 కవిదర్పణచ్ఛందస్సారము 6 బాలబోధి 7 నారాయణ దండకము 8 పుత్రశతకము 9 గాడనిమోరత్న భూషణము 10 సంక్షేపరామాయణము 11 కృష్ణస్తవము 12 లక్ష్మీస్తవము 13 శిష్టదర్శనీవిమర్శా

ఖండము ఈతఁడుకులాభిమాని.

గభ్భాణము అప్పారావు. బి.ఏ. విజయనగరము. లోకబాంధవశతకము, యయాతిచరిత్రము, భారతీసారస్వతానుబంధములలో బద్యకలాపములు. ఈతఁడాంగ్లేయభాషావిదుఁడయిన సుప్రసిద్ధాంధ్రకవి.

పతనాయక రామమూర్తికవి. 1924. కోటగండేప్రసు గ్రామం. విశాఖజిల్లా. ప్రస్తుతము గోదావరిజిల్లా కనుపూరుగ్రామమున ఉపాధ్యాయుడు. 1 కపోతవాక్యము. 2 శ్రీరామహృదయము. 3 రాఘవశతకము 4 రామలింగేశ్వరశతకము. 5 దేవయాన. 6 రుక్మిణీపరిణయప్రబంధము 7 సుశీల 8 గయ్యాళిగంప.

చిలకలపల్లి సాక్షిగోపాలస్వామి. 1926. వీరఘట్టము.

తట్టికోట చిరంజీవిరావు. 1926. సాలూరు.

పతనాయక శ్రీనివాసరావు. 1926. రాయఘడ.

రాజేటి రామమూర్తి, 1926. దత్తిరాజేరు.

కుప్పిలి సింహాచలకవి. 1924. ఖడ్గపురము.

కుప్పిలి సన్యాసయ్య. 1924. వేంకటరమణపేట.

మానాపుర సూర్యనారాయణ. 1925, పెదబారువాపల్లి.

పక్కి సన్యాసిమహంతి. 1925, విజయనగరము.

ఉరిటి లక్ష్మణమూర్తి. 1926, భుజిడి.

జగ్గుమంత్రి సూర్యనారాయణ. 1926. అనకాపల్లి, ప్రస్తుతము ఖడ్గపురము.

కుప్పిలి అప్పలసర్సయ్య సిద్ధాంతి. 1926. కుప్పిలి.

ఈపైవారు తమగ్రంథములు నాకు బంపుటకు సెదుకుచూచుచున్నాను.

బలివాడ నారాయణదాసు, 1921—22. బూర్జ. 1 కుచేలోపాఖ్యానము, 2 గుణసీలి, 3 సావిత్రీపరిణయము. 4 శ్రీయాళ. 5 హరిశ్చంద్ర 6 త్రినాథమేళా. 7 జయప్రద. (హరికథలు)

ఉరిటి సూర్యనారాయణ. 1921. మంతిన. 1అరసవెల్లి క్షేత్రమహాత్మ్యము.

# స్త్రీలకు

## కామధేను! మానినీమకరధ్వజలేహ్యము!! కల్పతరు!!!

మరియు

## మానినీమకరధ్వజ మాత్రలు

ఈ లేహ్యము - ఈ మాత్రలు రెండును కేవలము స్త్రీలకు కోరిన కోర్కె లిచ్చు దేవలోక కామధేను-కల్పతరులవంటి మహౌషధములు. ఈ మహౌషధములు రెండును చేర్చి సేవించిన స్త్రీలు తమకు కలిగిన సుగుణములకు జీవితకాలము మరువక సదా శ్లాఘించుచుందెదరు. ఇమ్మహౌషధముల అమృతమయగుణములు ఒకప్పుడైనను వ్యర్థమనిపించుకొనవని యౌషధప్రయోగమువలనను మా అనుభవమువలనను సువ్యక్తముగ చెప్పగలము. ఇందు మంచి విలువగల శ్రేష్ఠమైన కుంకుమపువ్వు, నాగకేసరములు, లక్ష్మణావంజ, ముస్నగుజీవకళలిచ్చు ఓషధులును మౌక్తికభస్మము, ప్రవాళము భస్మము, సూతసిందూరము, ఇందు యొక్క తస్య[illegible]సిందూరము, శతపుటలోహాభ్రక సిందూరమును విద్యుక్తముగ చేరి సిద్ధమగుచున్నవి. స్త్రీలగురించి యింతవరకు ప్రపంచమునకనిపెట్టిన గొప్ప బలవర్ధకదివ్యౌషధరాజములలోనివి కేవలము కీటమువంటివని ఉపయోగించినవారు నిశ్చయించకమానరు. ఇవి ముఖ్యముగ ఎరుపు, తెలుపు, పచ్చ కుసుమ (ప్రదర)రోగములు, కుసుమవ్యాధులు జీర్ణించుటవలన సంభవించు దురదపొక్కులు, మేహపొక్కులు, మచ్చలు, బొల్లి, నానావిధ చర్మవ్యాధులు ముట్టునొప్పి, మేహశూల, ఋతు[illegible]ములు, ఋతుస్రావకాలము, పరిమితి వ్యత్యాసము, [illegible],

యోనికంద, గుహ్యార్శ, రక్తగుల్మము, జలస్రావము, ఉదరము స్థౌల్యము(బొందబలుపు)ఋతుబద్ధవాతము(ముట్టుబంధించుట) గర్భవాతము, ఈడ్పువాతము, శుష్కవాతము, సూతికావాతము, తాపము కడుపులోమంట, గుండెలోమంట, గొంతుమంట, కండ్లుకాళ్లు చేతులుమంటలు,నీరుడిమంటబిళ్లపీకు,నడుమునొప్పి,తలనొప్పి,జ్వరము, నిద్రపట్టకుండుట, బలహీనము,అపస్మారము,భ్రమ,మూర్ఛ, పాండురోగము, అజీర్ణము, అనాహము,ఈమున్నగువ్యాధులు అప్పుడుపుట్టినవి యైనను ఎంతకాలము నుండిజీర్ణించి ప్రాణసంకటమై పీడించుచున్నను తప్పక కుదురును. సంతానముకలిగి గర్భముపోవుచున్నవారలకును, సంతానములేని వారలకును,ఆడుపిల్లలే కలుగుచున్నవారలకును, అల్పాయువు శిశువులు కలిగి చనిపోవుచున్నవారలకును,మూగ,వెర్రి కుంటు, కృశాంగ శిశువులుగను, నిత్యరోగులుగను జన్మించుచుండు వారలకును, ప్రసవభీతిగల గర్భిణీస్త్రీలకును,ఏకారణము వలనగానిదాంపత్యసుఖములేనివారలకును, అంగపుష్టి, యవ్వనము, శరీరసౌష్టవము కళాకాంతులు తగ్గియున్న వారలకును, బలహీనులకును, దాంపత్యప్రేమ లేనివారలకును, పురుష వాం[illegible]లకును, ఈ మోహినీ మకరధ్వజలేహ్యము, మాత్ర[illegible]ను కల్పతరువలె కోరిన కోరిక లిచ్చికాపాడు[illegible] ఔషధరాజములని ప్రధానముగ చెప్పబడినవి, [illegible] ప్రకటించి మంచిసంతానములు బడయగోరు స్త్రీ [illegible] లోపము గలదనిభావించక తమపు[illegible] కలిగియుండగలవనిభావించిఇమ్మ[illegible]

సేవింపవలయును. ఇమ్మహౌషధగుణములు ప్రత్యక్ష అమృతఫలప్రదములు, అమోఘములు రోగులేగాక, నిరోగులు సహితము సేవించిన దీర్ఘాయురారోగ్యమహదైశ్వర్య సుఖములు సులభముగ పొందగలరు-40 తు॥ లేహ్యం రు10-0-0! 40॥మాత్రలు రు 5-0-0 యీ రెండును రు15-0-0లగును. ఒకరికి40 దినములకుసరిపడుని వ్యౌషధములు. సొమ్ము ముందుగా పంపవలెను. లేదా వి.పి.పి. ద్వారాపంపబడును. వలయువారుమా విలాసమునకు వ్రాయవలెను

—o—

# బాలానందకస్తూరీమాత్రలు

శిశువులకు సంజీవి! బిడ్డలకుమహౌషధము!!

బాలురసంజీవామృతము!

పుట్టినదినము మొదలు ఉగ్గుతోపాటు అమృత సంజీవివంటి మహౌషధము. ఈ మాత్రలు రోగమునుమాన్పుటకును, రోగములేని సమయమందును, రోగము హరించుటకున్ను, రోగములురాకుండా సంరక్షించుటకును, ఉపయోగించు ప్రధానమైన దివ్యౌషధము. ఈమాత్రలు శిశువుల సర్వరోగములు, గ్రహదోషములు హరించును. లక్షలక్షల కొలది కుటుంబములలో నీమాత్రలుపయోగించి కొనియాడబడుచున్నవని చెప్పుటకు నతిశయోక్తి లేశమైనను వుండదు, ఈమాత్రలవలనపిల్లలదేహము, జీవము, ఆరోగ్యము, సంతోషము, కళ, కాంతులు రక్షించిపోషించు యింకొకయౌషధము వేరొకటి యున్నదనిచెప్పుటకు [illegible] చూపగలవారెవ్వరును లేరు. ఈ-అంచౌక. 50 మాత్రలు గల సీసా 8 అణాలుమాత్రమే.

బి. యస్. రావు బ్రదర్సు

గంజాం ఆయుర్వేదఫార్మసీ బరంపురం

# శిలాజతురసాయనము

## ప్రతివారికి ప్రాణమువంటి యుపకారమైనది! అమృతమువంటిది!

శ్లో॥ నసాస్తి రోగో భువి సాధ్యరూపః శిలాజతూయం నజయేత్ ప్రసహ్య॥

చరకసంహిత

శిలాజతువలన పోగొట్టబడనటువంటి రోగము లోకమునందెచ్చటను లేదని ప్రాచీనవైద్యశాస్త్రములలో చెప్పబడియున్న నిశ్చలమైన సత్యమును మా శిలాజతురసాయనము, తత్ప్రకారము రుజువు చేయుచున్నదని విద్వాంసులవలన మెచ్చుకొనబడుచున్నది. ఈ రసాయనము ఏరోగనివారణకు పుచ్చుకొన్నను ఆరోగము శీఘ్రముగా నిర్మూలముచేయుచున్నదనియు, జీవితకాలములో ప్రతిమనుజుడును రోగము వచ్చినగాని- రోగము లేనిసమయమునగాని, యెప్పుడైనను యీ శిలాజతురసాయనము సేవించితీరవలెనన్న అనుభవజ్ఞులచే ప్రశంసింపబడుచున్నది. ఇది ముఖ్యముగా శిలవాతములు 24 పిత్తములు 20 కఫరోగములు 20 మేహములు, క్షయ, కాసశ్వాసలు, అజీర్ణము, ఉదరము, శుక్లనష్టము, బహుమూత్రము, మూలవ్యాధి, శూలరోగము, చిట్టిశిరంగి, కొరుకు, రొమ్ము, బగ్గి మొదలగు సవాంతకటములు తక్కినికొంచము నానావిధములుగ పుట్టిన మేహపొడలు, కుష్టుపొడలు, చర్మవ్యాధులు, స్వప్నదుర్బలము, హృదయదుర్బలము, మనోదుర్బలము, ఇంద్రియదుర్బలము, నిశ్చయముగ హరించును. దేహధాతువులకును ప్రాణములకును పుష్టి, తుష్టి, శక్తి, ఉత్సాహము, బలము, ఆరోగ్యము, కావలసినంత పోషణను, సమృద్ధిగలుగజేయును. బలవర్ధకౌషధములలోనిది చక్రవర్తివంటిది. స్త్రీబాలవయోవృద్ధులును, దేశకాలతత్వభేదము లుపాటింపక సదానిర్భయముగా సేవింపదగిన అమృతమువంటి దేహత్త్వలపోషించు దివ్యౌషధమిది యొకటియే, ఖరీదు అత్యల్పము 20 తు డబ్బి రు 3 పోస్టేజీ 0-5-0

మెస్సర్సు బి శ్యామసుందరరావు బ్రదర్సువారు

గంజాం ఆయుర్వేద ఫార్మసీ

బరంపురం, చెన్నరాజధాని.